ఉపకారవేతనం తోడుగా..

విదేశాలకు!

విదేశాలకు వెళ్లడం అంత సులభమైతే కాదు, రాలా ఖర్చుతో కూడుకున్నది. ఇలాంటి సమయాల్లో స్కాలర్‌షిప్స్ ఉపయోగపడతాయి. రాలా సంస్థలు విద్యార్థులకు ఏటవంటి ఆర్థిక సహకారం అందిస్తున్నాయి. అసలే తెలుసుకుని అవకాశం ఇస్తున్నవారికి దరఖాస్తు చేయడం ద్వారా అర్హత మేరకు ప్రయోజనం పొందవచ్చు. స్కాలర్‌షిప్స్ అనేవి విద్యార్థుల సమర్థత, మార్కులు, ఇతర అర్హతలను పరిశీలించి ఇస్తారు. ఏవి ఇచ్చినా ఉన్నత విద్యను కష్టపడి ఖర్చుతో అంటేలా సహాయం చేయగలవు. ట్యూషన్ ఫీజు, వసతి, రవాణా ఖర్చులు ఇందులో ఇస్తారు. విదేశాల్లో చదవడం ప్రస్తుతంగానూ భవిష్యత్తుగానూ ఉపయోగపడుతుంది. ఇతర దేశాలకు విశ్వం ద్వారా విభిన్నమైన సంస్కృతుల గురించి తెలుసుకునే వీలుంటుంది. కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడతాయి.

ఉపకారవేతనాల్లో రకాలు..

విదేశాల్లో చదవాలనుకునే విద్యార్థులకు వివిధ రకాల స్కాలర్‌షిప్పులు ఉన్నాయి. కొన్ని దేశాలను బట్టి ఇస్తారు. మరికొన్ని యూనివర్సిటీలు, ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు ఫౌండేషన్లు, కార్పొరేట్ సంస్థలు ఇస్తుంటాయి. ఇలా ఎన్నో స్కాలర్‌షిప్‌లు ప్రతిభ, అవసరాల ప్రాతిపదికన, అణగారిన వర్గాలకు ఇచ్చేలా ఉంటాయి. అకడమిక్ అర్హతలు, ఆర్థిక అవసరాలకు తగిన విధంగా దరఖాస్తు చేసుకోవాలి.

వెతకడం ఎలా?

ఏ ప్రొవైడరు సరిపడా స్కాలర్‌షిప్ వెతకడం, తగిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవడం అవసరం. స్కాలర్‌షిప్ మేళాలు కోసం, రిసర్చ్‌మెంట్ అందించే వారి గురించి, అంతర్జాతీయ విద్యార్థులకు ఇచ్చే ఫండ్స్ గురించి తెలుసుకోవడం ద్వారా సరిగ్గా ప్రణాళిక వేసుకోవచ్చు. కొయర్ ప్రైవేట్స్ ఆఫీస్, ప్రొఫెసర్స్, అకడమిక్ అడ్వైజర్స్ వంటి వారి ద్వారా ఈ సమాచారం సేకరించవచ్చు. ఇవే సమయంలో దరఖాస్తుల గురించి తెలుసుకోవడం అత్యంత అవశ్యకం. దానికి తగిన విధంగా ముందు నుంచే దరఖాస్తులు సిద్ధం చేసుకోవాలి.

ఇలా చేయొచ్చు..

ఎలిజిబిలిటీ దరఖాస్తు చేసుకునేందుకు కమిటీకి ఎంపికైన, ఆసక్తికరమైన ప్రొఫైలేను అందించడం అవసరం. అకడమిక్ రికార్డ్, టీయాగా, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్, పబ్లిసిటీ స్టేట్‌మెంట్.. ఇవన్నీ మన దక్షతాన్ని ప్రతిబింబిస్తాయి. ఎంచుకున్న సబ్జెక్టులో మనకున్న ఆసక్తిని అర్థంచేసుకుంటే అందుకున్న మెళ్ళు.. అన్ని రాయవచ్చు స్కాలర్‌షిప్ ఇచ్చే సంస్థ విభిన్నాలు, అంచనాలకు తగినట్లుగా ప్రొఫైలేను దరఖాస్తులో ఆవిష్కరించాలి. మెంటర్స్, అధ్యాపకుల నుంచి రికమెండేషన్ లెటర్ తీసుకుని దరఖాస్తును మెరుగుపరచాలి.

అర్హతలు

పలు దేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఇచ్చే సంస్థ, తాని ఉన్నత ఇచ్చే అర్హతలు ఒక్కో దేశానికి ఒక్కోలా ఉంటాయి. అప్పుడు ఆ దేశం, ఇతర అంశాలను బట్టి ఆధారపడి ఉంటుంది. అర్హతల వారిని ఎంపిక చేసేందుకు ఈ కింది విషయాలను పరిగణిస్తారు.

మార్కులు: మంచి మార్కులు పొంది ఉండటం రాలా స్కాలర్‌షిప్పులకు ఉండాల్సిన మొదటి అర్హత. సంస్థ నిర్దేశించిన విధంగా ఉన్నత స్థాయి పర్సు ఉండాలి.

పరీక్షలు: కొన్ని స్కాలర్‌షిప్‌లు ప్రత్యేకంగా కొన్ని కొన్ని సబ్జెక్టులు చదివే వారికి ఇస్తారు. సైన్స్ సబ్జెక్టులు (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) వంటివి చదివేవారికి కొన్ని సంస్థలు అధిక ప్రాధాన్యం ఇస్తాయి.

వేటుకాలీ - సిటిజన్‌షిప్: మరికొన్ని స్కాలర్‌షిప్‌లు ప్రత్యేకంగా కొన్ని దేశాల వారికి, ప్రాంతాల వారికి ఇస్తారు. ఉదాహరణకి ప్రదుత్వాలు, ఆర్గనైజేషన్లు, యూనివర్సిటీలు వంటివి ప్రత్యేకంగా కొన్ని దేశాల విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఇస్తారు.

భాష: స్కాలర్‌షిప్ ఇచ్చే దేశంలో వాడే భాషనుబట్టి.. కొన్ని సంస్థలు ఆ లాంగ్వేజ్‌లో ప్రావీణ్యాన్ని ఆసుగుతాయి. ఇలాంటి సందర్భాల్లో టోఫెల్, ఐఈఎల్‌టీఎస్ వంటి పరీక్షల్లో నెగ్గాలి.

ఆర్థిక అవసరం: కొన్ని స్కాలర్‌షిప్‌లు ప్రత్యేకంగా విద్యార్థి ఆర్థిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇస్తారు. విదేశాల్లో చదివే అర్హత, బలమైన ఆర్థిక అవసరాలు రెండూ ఉన్నవారిని ఎంపిక చేస్తారు. ఆర్థిక అవసరాన్ని నిరూపించే ప్రామాణికాలు అవసరం అవుతాయి.

వాయకత్వ లక్షణాలు - ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్: స్కాలర్‌షిప్‌లు తరచూ ఉన్నత నాయకత్వ లక్షణాలు ఉన్నవారికి, చదువుతోపాటు ఇతర కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారికి ఇస్తారు. విద్యార్థి కృషిలో పారదర్శకం, వాలంటీరుగా చేయడం, ఆటల్లో ప్రావీణ్యం చూపడం ద్వారా ఇవి సాధించవచ్చు.

రిసర్చ్ అనుభవం: గ్రాడ్యుయేట్ లెవెల్ స్కాలర్‌షిప్పు కోసం రిసర్చ్ అనుభవం ఉండాలి. ఇందుకు తగిన రుజువులు చూపించాలి. ఇంతకముందు చేసిన రిసర్చ్ ప్రాజెక్టులు, పబ్లికేషన్స్, లెటర్ ఆఫ్ రికమెండేషన్స్ వంటివి ఇవ్వాలి.

పర్సనల్ స్టేట్‌మెంట్ లేదా వ్యాసం: స్కాలర్‌షిప్స్ దరఖాస్తుల్లో చాలావరకూ దరఖాస్తుదారులు తమ ఆసక్తులతోపాటు పర్సనల్ స్టేట్‌మెంట్స్, వ్యాసాలు ఇవ్వాల్సి ఉంటుంది. తమ ఉద్దేశం, లక్ష్యాలు, విదేశాల్లో చదవడం వల్ల ఆలోచనలను వెల్లడించాలి. బలాలు, అనుభవం, స్కాలర్‌షిప్పులను ఏవిధంగా అర్థవంతంగా వివరించగలగాలి.

రికమెండేషన్ లెటర్: చాలా స్కాలర్‌షిప్‌లకు ప్రొఫెసర్లు, టీచర్లు, ఇతరుల వద్ద నుంచి రికమెండేషన్ లెటర్లు తీసుకురావాలి. మన మార్కులు - దక్షతాన్ని గురించి, అందుకున్న వీటమాల గురించి, మనం ఏవిధంగా ఆ ఉపకారవేతనానికి అర్హులమో వెల్లడించాలి.

విదేశాలకు వెళ్లి చదవాలని చాలామంది విద్యార్థులకు ఉంటుంది. అయితే ఖర్చుల భయంతో వెనకడుగువేస్తుంటారు. కానీ నిజంగా ఉన్నత విద్యపై ఆసక్తి, కష్టపడి చదివే అలవాటు ఉంటే... స్కాలర్‌షిప్‌లు ఇటువంటి వారికి ఎంతగానో సహకరిస్తాయి. అలా ఫారిన్ వెళ్లే విద్యార్థుల కోసం సిద్ధంగా ఉన్న ఉపకారవేతనాలు ఏంటో ముందు చూద్దాం.

విదేశాల్లో చదివే విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్‌షిప్‌లు

భారత ప్రభుత్వం ఇచ్చేవి..

ఫుల్‌బ్రైట్ - నెహ్రూ మాస్టర్స్ ఫెలోషిప్: అమెరికాలో ఎంఎస్ చదువుతున్న, తెలివైన విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్ ఇది. ఫీలాంత్రపీస్, భవిష్యత్తు నాయకులకు ఇస్తారు. తమ ప్రజల ఎదుగుదలకు సహాయపడేవారిని వీరి ద్వారా ప్రోత్సహిస్తారు.
ట్రైబ్: మెరిట్ బేస్డ్ అండ్ నీడ్ బేస్డ్
ప్రయోజనం: ట్యూషన్ ఫీజు, లివింగ్ ఖర్చ్, రవాణా ఖర్చులు, జి-1 వీసా సదుపాయం, యాక్టివిటీస్- సిక్కిమ్ ట్రావెల్
అర్హత: 3 ఏళ్ల కమ్యూనిటీ సర్వీస్ అనుభవం, 55 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ.

ఫుల్‌బ్రైట్ - నెహ్రూ డాక్టోరియల్ రిసర్చ్ ఫెలోషిప్: యునైటెడ్ స్టేట్స్ - ఇండియా ఎక్స్‌ఛేంజ్ ప్రోగ్రామ్ కింద భారత విద్యార్థులకు అందజేస్తుంది. రిసెర్చ్‌లో కొంత భాగాన్ని అమెరికాలో చేయాలి.
పబ్లిక్కు: పీహెచ్‌డీకి అనుబంధ సబ్జెక్టు తీసుకోవాలి.
కాలవ్యవధి: 6 నుంచి 9 నెలలు **ట్రైబ్:** మెరిట్ బేస్డ్
అర్హత: ఎవైనా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ నుంచి పీహెచ్‌డీ ఉండాలి. టోఫెల్ సబ్మిట్ చేయాలి.
ప్రయోజనాలు: జి-1 వీసా సపోర్ట్, నెలవారీ స్టైపెండ్, యాక్టివిటీస్ అండ్ సిక్కిమ్ ట్రావెల్, రాలా, పోలా విమాన ఛార్జీలు చెల్లిస్తారు.

నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్: విదేశాల్లో చదివే విద్యార్థులెవరి ఎవరిలా పేదరికానికి, తక్కువ ఆదాయ వనరులు కలిగిన విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో దీన్ని ఏర్పాటు చేశారు. ఎస్సీ, ఎస్టీలు, భూమిలేని కూలీలు, ఇతర వెనుకబడిన వేరును విదేశాల్లో చదివించాలనే ఆలోచనతో ఇస్తున్నారు.
కాలవ్యవధి: 2 ఏళ్లు **ట్రైబ్:** నీడ్ బేస్డ్
అర్హత: 1. ప్లైనర్ కమ్యూనిటీకి చెందినవాళ్లి ఉండాలి. 2. చదివిన ఆఖరి డిగ్రీలో 55 శాతం మార్కులు పొంది ఉండాలి. 3. 35 ఏళ్లలోపు వాళ్లి ఉండాలి. 4. ఒక్కరి కంటే ఎక్కువ తోబుట్టువులు ఉండకూడదు. 5. కటుంబ ఆదాయం ఏడాదికి రూ.6 లక్షలోపు ఉండాలి.
ప్రయోజనాలు: ఒకేసారి 15,400 అమెరికన్ డాలర్లు ఇస్తారు. దాంతోపాటు ట్యూషన్ ఫీజు, పుస్తకాల ఖర్చు, విమాన టికెట్లు, వసతి ఖర్చులు, మెడికల్ ఖర్చులకొన్ని వీసా ఫీజు ఇస్తారు.

ఎడవుమస్ ముండస్ ఇంటింటి మాస్టర్స్ స్కీమ్: యూరోపియన్ యూనియన్ ద్వారా ఇది అందిస్తుంది. ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ చదివే భారతీయ విద్యార్థులకు పూర్తి ఖర్చులు ఇస్తారు. ఏ దేశాన్నుంచైనా అర్హత ఉంటే దరఖాస్తు చేయవచ్చు.
కాలవ్యవధి: 1 నుంచి 2 ఏళ్లు. **ట్రైబ్:** మెరిట్ బేస్డ్
అర్హత: గ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన అర్హత.
ప్రయోజనాలు: నెలకు 1100 నుంచి 1200 యూరోలు ఇస్తారు. ట్యూషన్ ఫీజు, ట్రైవెల్, ఖర్చులకొన్ని వండివస్తు అందిస్తాయి.

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి స్కాలర్‌షిప్: అణుప్రవేశ ప్రదుత్వం ఇస్తుంది. విదేశాల్లో చదవాలనుకునే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం అందిస్తున్నారు.
అర్హత: ● **ఆదాయం:** కటుంబ ఆదాయం ఏడాదికి రూ.5 లక్షల కంటే తక్కువ ఉండాలి.
● అమెరికా, కెనడా, ఆస్ట్రేలి, ఫ్రాన్స్, యూకే, సింగపూర్, జపాన్, సౌత్ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వెళ్లే విద్యార్థులకు మాత్రమే ఐది వర్తిస్తుంది. ● కటుంబం నుంచి ఒక్క విద్యార్థి మాత్రమే దీనికి అర్హులు.
● డిగ్రీలో 60శాతం మార్కులు వచ్చి ఉండాలి. జీఆర్ఈ/జీమాట్ - ఐల్ట్స్ ప్రావీణ్యాన్ని కొన్నట్లో ప్రావీణ్యం ఉండాలి.
స్కాలర్‌షిప్ గ్రాంట్: రూ.20 లక్షల వరకూ లేదా కాలేజీ ఆస్కిమన్ ఫీజులో ఎంచుకున్న ఏది తక్కువైతే అది. ఒకవైపు ఎకామీ టికెట్, వీసా ఛార్జీలు..

అగఖా ఖాసవి మెమోరియల్ ఫెలోషిప్: భారత ప్రభుత్వం ఇస్తుంది. మానవాభివృద్ధి మంత్రిత్వశాఖ దీన్ని పర్యవేక్షిస్తుంది. ఐవి పొందిన విద్యార్థి.. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ జాయినర్ రిసెర్చ్ ఫెలోకి సమానంగా ఉంటారు.
పబ్లిక్కు: హిస్టరీ, ఎకనమిక్స్, పొలిటికల్ సైన్స్
కాలవ్యవధి : మొదటి ఏడాది.. విద్యార్థి ప్రవర్తనను బట్టి రెండేళ్ల వరకూ పొడిగించే అవకాశం ఉంటుంది.
ట్రైబ్: మెరిట్ బేస్డ్
అర్హత: 1. పీహెచ్‌డీ వరకూ 60 శాతం మార్కుల కంటే ఎక్కువ పొంది ఉండాలి. 2. 30 నుంచి 40 ఏళ్లలోపు వాళ్లి ఉండాలి. 3. 3 ఏళ్ల బోధన అనుభవం ఉండాలి.
ప్రయోజనాలు: లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ - సెయింట్ ఆంటోని కాలేజీలో ఫ్లేస్‌మెంట్ దొరుకుతుంది. దాదాపు 30,000 యూరోలు, ప్రయాణ ఖర్చులు ఇస్తారు.

అమెరికాలో చదివేవాళ్లకి...

ఫూలా స్కాలర్‌షిప్: ఫూలా ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఇచ్చే ప్రతిష్టాత్మకమైన స్కాలర్‌షిప్ ఐది. చదువుల్లో ఉన్నత ప్రదర్శన కనబరిచే విద్యార్థులకు ఇస్తారు.
ట్రైబ్: నీడ్ బేస్డ్ అండ్ కాలేజ్ స్పెసిఫిక్
అర్హత: భారత పౌరులై ఉండాలి, స్కూల్‌లో 70 శాతం మార్కులు వచ్చి ఉండాలి, ఎక్కువ ఖర్చ్ గ్యాప్ ఉండకూడదు, టోఫెల్ స్కోరు 100 - ఐఈఎల్‌టీఎస్ స్కోరు 7 వచ్చి ఉండాలి.

ఫుల్‌బ్రైట్ ఫ్యూ ఇంటర్నేషనల్ ఫెలోషిప్: అమెరికన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఆపొర్చునిటీస్ ఆఫ్ యూనివర్సిటీ ఏమెస్ (ఏఏయూఆర్‌ఐ) ద్వారా మహిళలకు మాత్రమే ఇచ్చే స్కాలర్‌షిప్ ఐది. అమెరికన్లు కానివారు, సిటిజన్‌షిప్ లేనివారికి, పూర్తిస్థాయి చదువు, లేదా రిసెర్చ్ చేసేవారికి ఇస్తారు. గత కొన్నేళ్లుగా 150కు పైగా దేశాల్లో 3,800 మంది మహిళలు దీని ద్వారా ప్రయోజనం పొందారు.
ట్రైబ్: మెరిట్ బేస్డ్. **అర్హత:** బ్యాచిలర్ ప్రొగ్రామ్ పూర్తి.
ప్రయోజనం: మాస్టర్స్/మొదటి ప్రొఫెషనల్ డిగ్రీ: 20,000 డాలర్లు. **డాక్టోరియల్:** 25,000 డాలర్లు. **పోస్ట్ డాక్టోరియల్:** 50,000 డాలర్లు

మైక్రోసాఫ్ట్ స్కాలర్‌షిప్స్ (అండర్‌గ్రాడ్యుయేట్): యూఎస్, కెనడా, మెక్సికోల్లో కంప్యూటర్ సైన్స్ లేదా సైన్స్ కోర్సులు చదివే విద్యార్థులకు ఐది ఇస్తారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమ పట్ల అధిక ఆసక్తి ఉన్నవారికే ఐది వరిస్తాయి. అర్హత్తి ప్రదర్శనను బట్టి ట్యూషన్ ఫీజు పూర్తిగా/పాక్షికంగా చెల్లిస్తారు.
ట్రైబ్: మెరిట్ బేస్డ్. **అర్హత:** 4 ఏళ్ల బ్యాచిలర్ ప్రొగ్రామ్‌లో ప్రవేశం, మంచి మార్కులు.

ఆస్ట్రేలియాలో ...

జాన్ ఆర్నాల్డ్ ఫెలోషిప్ (జేఏఎఫ్): ఆస్ట్రేలియన్ సెనేట్ పర్ జాన్ కాన్‌స్టెన్షన్ ఆర్నాల్డ్ (ఏసీఎఎసాల్డ్) దీన్ని అందిస్తుంది. భారత్‌లో వ్యవసాయ సంబంధిత అంశాలు, పంటల పంటి వాటిపై పరిశోధన చేసేవారికి ఇస్తారు.
ట్రైబ్: పెరోషిప్ అండ్ రిసెర్చ్
అర్హత: పీహెచ్‌డీలో నమోదై ఉండాలి. మంచి మార్కులు ఉండాలి. మఖ్యమైన అవసరాల్సినలికి ఇస్తారు.

ఎండీవర్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్: ఆస్ట్రేలియా ప్రదుత్వం ఎండీవర్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్‌ను అందిస్తుంది. కాలోమే నాయకులను తయారుచేయడం దీని లక్ష్యం. **ట్రైబ్:** మెరిట్ బేస్డ్ అండ్ పెరోషిప్
అర్హత: ఉన్నత మార్కులు, 18 ఏళ్ల వయసు దాటి ఉండాలి
ప్రయోజనం: 272,500 ఆస్ట్రేలియన్ డాలర్లు ఇస్తారు.

యూకేలో ...

పెర్సీ స్కాలర్‌షిప్: ఇండియా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి యూకేకు వచ్చే విద్యార్థుల కోసం ఉద్దేశించినది. పూర్తిస్థాయి మాస్టర్స్ లేదా పీహెచ్‌డీ ప్రోగ్రామ్ చదివేవారికి అందిస్తారు. ఆక్స్‌ఫర్డ్, రీడింగ్, న్యూకాజిల్ ఆఫ్ ఓరియంటియర్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (సోవస్) సంస్థల్లో చదివేవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
ట్రైబ్: మెరిట్, నీడ్ బేస్డ్. **అర్హత:** భారత పౌరులై ఉండాలి, భారతీయ వర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ చేసి ఉండాలి.
ప్రయోజనం: పంద శాతం ట్యూషన్ ఫీజు, ఖర్చులకు 15,000 నుంచి 18,000 యూరోలు, విమానయానం.

రోర్క్ స్కాలర్‌షిప్: ఆక్స్‌ఫర్డ్ వర్సిటీలో పూర్తిస్థాయి పీజీ చేసేవారికి ఇస్తారు. ఉన్నత చదువులు, ఉత్తమ సేవానుకూల, అకడమిక్ ప్రతిభ ఉన్నవారికి ప్రథమ ప్రాధాన్యం.
అర్హత: అకడమిక్ ప్రతిభ, ఎవైనా ఎక్సీలా కాలేజుల్ యూకేలోలీలో ప్రావీణ్యం, నిజాయతీ, ధైర్యం, సమాజం పట్ల బాధ్యత.
ట్రైబ్: మెరిట్ బేస్డ్
● భారత పౌరులై, సైన్సుల్ ఎడ్యుకేషన్ పూర్తిచేసి ఉండాలి.
ప్రయోజనం: ట్యూషన్ ఫీజు, స్టైపెండ్ 1,315 యూరోలు.

క్లారెండన్ స్కాలర్‌షిప్: యూకేలో ఎవైనా యూనివర్సిటీలో ఒక ఏడాది పీజీ చేసే ఉత్తమ విద్యార్థులకు అబ్బుడి ప్రభుత్వం ఈ ఉపకారవేతనం అందిస్తుంది.
ట్రైబ్: మెరిట్ బేస్డ్
నిబంధనలు: స్కాలర్‌షిప్ కాలవ్యవధి అయిపోగానే వ్యవహారికి తిరిగి రావాలి. రెండేళ్ల పని అనుభవం ఉండాలి. యూకే వర్సిటీ నుంచి ఆఫర్ లెటర్ వచ్చి ఉండాలి.
● ట్యూషన్ ఫీజు, వసతి, విమానయాన టికెట్లు ఇస్తారు.
గ్లోబల్ స్టడీ అవార్డ్: ఇంటర్నేషనల్ స్టూడెంట్ ఎమిలిటీ ఫార్వ్ (ఐసీఎఫ్) ద్వారా దీన్ని అందిస్తున్నారు.
ట్రైబ్: మెరిట్ బేస్డ్
అర్హత: ఐఈఎల్‌టీఎస్ రాసి ఉండాలి. మునుపటి ఉన్న ఇంటర్నేషనల్ స్టూడెంట్ ఎమిలిటీ ఫార్వ్ లేదా ఇంటర్నేషనల్ యూత్ ట్రావెల్ ఫార్వ్ ఉండాలి.
ప్రయోజనం: 10,000 యూరోల వరకూ ఇస్తారు.
గ్లోబ్ స్కాలర్‌షిప్: దీని ద్వారా ఐగ్లాండ్, వేల్స్, స్కాట్లాండ్, నార్తర్న్ ఐలాండ్‌లలో ఫీ చదువుతున్న విద్యార్థులకు 10,000 యూరోల వరకూ అందిస్తున్నారు. **ట్రైబ్:** మెరిట్ బేస్డ్ అండ్ యూనివర్సిటీ స్పెసిఫిక్
అర్హత: భారత పౌరులై ఐదులలో ఉన్న వర్సిటీల్లో చదువుతూ ఉండాలి.

కెనడాలో ...

కెనడా మెమోరియల్ స్కాలర్‌షిప్: కెనడియన్ ఐన్‌స్టిట్యూట్‌లలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ చదివేవారికి ఇస్తారు. ఇతరుల ప్రయోజనాల కోసం పాటుపడేవారిని గుర్తించి దీని ద్వారా ప్రోత్సహిస్తారు. **ట్రైబ్:** మెరిట్ బేస్డ్
అర్హత: సమాజానికి సేవ చేయడం - మంచి అకడమిక్ ప్రతిభ
ప్రయోజనం: 10,000 కెనడియన్ డాలర్ల (ఒక్కసారి)

ఒంటారియో గ్రాడ్యుయేట్ స్కాలర్‌షిప్: యూనివర్సిటీ ఆఫ్ టొరంటో, ప్రాచీన్ ఆఫ్ ఒంటారియో కలసి దీన్ని అందిస్తున్నాయి.
ట్రైబ్: మెరిట్ బేస్డ్‌గా ఇస్తారు.
అర్హత: టొరంటో యూనివర్సిటీలు నుంచి పూర్తిస్థాయి పీజీ చదివి.. మంచి మార్కులు తెచ్చుకుని ఉండాలి.
ప్రయోజనం: 5,000 కెనడియన్ డాలర్ల నుంచి 15,000 కెనడియన్ డాలర్ల వరకూ ఇస్తారు.

కెనడియన్ కామన్‌వెల్త్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్: అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివే ఇండియన్ విద్యార్థులకు ఇస్తారు. కెనడా ప్రదుత్వం ద్వారా ఫండ్ ఇస్తుంది.
అర్హత: అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్, డాక్టోరియల్ పీహెచ్‌డీ చేసిన భారతీయ విద్యార్థులకు ఇస్తారు. ట్యూషన్ ఫీజు, వసతి - ఇతర ఖర్చులు ఇస్తారు.

GLOBAL TREE
Unfolding Overseas Opportunities
Education | Immigration | Training

– శుభకర్ ఆలపాటి
డైరెక్టర్, గ్లోబల్ ట్రీ